ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
శుక్రవారం 26 జనవరి 2024

కిషన్‌రెడ్డిని కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



వరంగల్ సిటీ, జనవరి 25: కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డిని ఇటీవల జిల్లా బీజేపీ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన గంటరవికుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డిని కలిసి శాలువా, బొకేతో సన్మానించారు.

ఉత్తమ ఉద్యోగులు
వివిధ శాఖలకు చెందిన 224 మంది ఎంపిక.. నేడు అవార్డుల ప్రదానం 8



గణతంత్ర వేడుకలకు ముస్తాబైన ఖిలావరంగల్ కోటలోని ఖుష్‌మహల్ గ్రౌండ్

గణతంత్ర దినోత్సవానికి సర్వం సిద్ధం

నేటి షెడ్యూల్

- ఉదయం 8 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జెండా ఆవిష్కరణ
- 9 గంటలకు ఖుష్‌మహల్ మైదానంలో కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరణ
- 9.02 నుంచి 9.10గంటల వరకు పోలీసుల గౌరవ వందనం.
- 9.10 నుంచి 9.15 గంటల వరకు జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగం
- 9.15 గంటల నుంచి 9.45 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు.
- 9.45 నుంచి 10 గంటల వరకు ప్రశంసా పత్రాల ప్రదానం
- 10 నుంచి 10.15 గంటల వరకు వివిధ శాఖల స్టాల్స్ పరిశీలన.

ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ మైదానంలో వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించనున్న కలెక్టర్

సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ శకటాల ప్రదర్శన

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు

వరంగల్ కలెక్టరేట్/ఖిలావరంగల్, జనవరి 25: గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. వరంగల్ ఖిలావరంగల్ ప్రాంతంలోని ఖుష్‌మహల్ క్రీడా మైదానంలో గణతంత్ర వేడుకలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కలెక్టర్ పి.ప్రావీణ్య జాతీయ జెండాను ఎగరవేసి జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం, పోలీసుల పరేడ్‌ను తిలకిస్తారు. వివిధ శాఖల్లో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించి విశేష ప్రతిభ కనబర్చిన వారికి ప్రతీ ఏటా ఇచ్చే ప్రశంసా పత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేస్తారు. గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు కొనసాగుతాయి. అనంతరం ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలకు సంబంధించి శకటాల ప్రదర్శన, వివిధ స్టాల్స్‌ను కలెక్టర్ పరిశీలిస్తారు.

ముస్తాబైన మైదానం..

ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ పక్కన మైదానంలో వరంగల్ జిల్లా గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మైదానంలో వేదికతోపాటు జాతీయ జెండా గద్దె, పందిళ్లు, ఆహ్వానితులు కూర్చోవడానికి టెంట్ పండాలను ఏర్పాటు చేశారు. గ్రౌండ్‌ను చదు నుచేసి, మొరం, ఎర్రమట్టితో లైన్స్ గీసి అం దంగా తీర్చిదిద్దారు. వచ్చే వారికి అన్ని రకా ల వసతులను ఏర్పాటు చేశారు. గ్రౌండ్ చుట్టూ బారీకేడ్లు, వాహనాలకొసం, ప్రజలు కూర్చోవడానికి సీట్లు, ఏర్పాట్లు, తాగునీరు, నాయకులు, ప్రభుత్వ అధికారులు, వీఐపీ లు, విలేకరుల కూర్చోవడానికి కుర్చీలు తది తర ఏర్పాట్లు చేశారు. గత మూడు రోజు లుగా రెవెన్యూ, పోలీస్ అధికారులు గ్రౌండ్ లో పనులను పర్యవేక్షిస్తున్నారు. గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్వినితానాజీ వాకడే మైదా నాన్ని సందర్శించి వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఆర్డీవో వాసుచంద్ర ఏర్పాట్లను పర్యవేక్షించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

పార్కింగ్‌కు ఏర్పాట్లు..

గణతంత్ర దినోత్సవాలకు తరలి వచ్చే ప్రభుత్వ అధికారులు, అనధికారులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, మీడియా వారికి అన్ని ఏర్పాట్లు చేశారు. వాహనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా నిర్వహించారు. వేడుకల కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచాలి..

- చైతన్య కార్యక్రమాలతో గత ఎన్నికల్లో పెరిగిన ఓటింగ్ శాతం..: కలెక్టర్ ప్రావీణ్య
- సీనియర్ సిటిజన్ ఓటర్లకు సన్మానించిన

వరంగల్ కలెక్టరేట్, జనవరి 25: గత అసంబ్లీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా 78శాతం పోలింగ్ జరగ్గా వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులకు సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని ఐఎంఏ హాల్‌లో ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించి తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో షూర్ పేరుతో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఫలితంగా 20 వేల మంది యువ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. ఓటర్ ఫర్ షూర్ అనే నినాదం ప్రజల్లోకి బలంగా వెళ్లిందని తద్వారా ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. ఓటరు దినోత్సవం సందర్భంగా కేంద్ర ఎన్నికల అధికారి రాజీవ్‌కుమార్ అందించిన సందేశాన్ని ప్రదర్శించి కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఓటరు దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, వక్తృత్వ పోటీలు, మునిసిపల్ బల్దియా కార్యాలయం నుంచి ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. అనంతరం ఎంజీఎం జంక్షన్‌లో ఫ్లాష్‌మాబ్ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రేటర్ మునిసిపల్ కమిషనర్ షేక్‌రిజ్వాన్ బాషా, అడిషనల్ కలెక్టర్ అశ్వినితానాజీ వాకడే, పరిశ్రమ శాఖ అధికారి నర్సింహమూర్తి, సహకార శాఖ అధికారి సంజీవరెడ్డి, మార్కెటింగ్ శాఖ అధికారి ప్రసాద్‌రావు, విద్యాశాఖ అధికారి వసంతి, ఇంటర్మీడియేట్ అధికారి మాధవరావు, శిశు సంక్షేమ శాఖ అధికారి ఎం.శారద, ఎన్నికల సూపరింటెండెంట్ బి.విశ్వనారాయణ, డీపీఆర్వో ఆయుబ్ అలీ పాల్గొన్నారు.



ఓటరు దినోత్సవంపై ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, అధికారులు

గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలి..

పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ప్రతీ గ్రాడ్యుయేట్ విద్యావంతుడు ఓటరుగా నమోదు కావాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు హక్కు నమోదు పై భారత ఎన్నికల సంఘ నిబంధనల ప్రకారం గతంలో ఓటుహక్కు కలిగి ఉన్నవారు కొత్తగా ఓటు నమోదు చేసు కోవాలన్నారు. కొత్త ఓటరు జాబితానను సరించి మాత్రమే ఉమ్మడివరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజ కవర్గంలో ఓటు వేసేందుకుఅర్హులని చెప్పారు. సమావేశంలో ఆర్డీవో వాసు చంద్ర, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీ శ్రీనివాస రావు, నాగేశ్వర్‌రావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ విశ్వనారాయణ పాల్గొన్నారు.

ఓటరు చైతన్య అధికారికి సన్మానం

గత 14 ఏళ్లుగా ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ అధికారి కొడిమ్యాల శ్రీనివాసరావును ఉత్తమ ఓటరు మోటివేటర్‌గా కలెక్టర్, అధికారులు అభినందించారు. గురువారం ఏవీవీలో ఆయనకు కలెక్టర్ మెమొంటోను అందజేశారు.

కడుపు నింపిన కళను బతికిస్తూ..

50ఏళ్లుగా చిందు యక్షగాన ప్రదర్శనలో మేటి గడ్డం సమ్మయ్య

ఆయన సేవలను గుర్తించిన కేంద్రం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా 'పద్మశ్రీ' పురస్కారానికి ఎంపిక

జనగామ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వారసత్వంగా వచ్చిన కళనే నమ్ముకున్నారు. చిన్న తనంలో తండ్రి వెంట నడిచి కడుపు నింపే చిందు యక్షగాన కళామతల్లి ఒడిలోఆయన ఒదిగిపోయారు.16ఏళ్ల ప్రాయంలోనే వేదికలు ఎక్కి రామాయణ, మహాభారత, భాగవతం, జాంబవ పురాణ కథలను ప్రదర్శనలి వ్వడం ప్రారంభించారు. 50ఏళ్లుగా చిందు యక్షగాన కళన బతికిస్తూ భావితరాలకు అందిస్తున్న జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి చెందిన గడ్డం సమ్మయ్యను 'పద్మశ్రీ' పురస్కారం వరించింది. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పద్మశ్రీ పురస్కారాల జాబితాలో సమ్మయ్యకు చోటు దక్కింది.

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడిలో గడ్డం(చిందుల) రామస్వామి, చండిగాంబ దంపతులకు సమ్మయ్య1958లో జన్మించారు. ఆ తర్వాత రామస్వామి దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లిలో స్థిరపడ్డారు. ఆరో తరగతి వరకు చదువుకున్న సమ్మయ్య తల్లిదండ్రులతోపాటు కులవృత్తి అయిన చిందు యక్షగాన ప్రదర్శనల్లో పాల్గొనేవారు. 16ఏళ్ల వయసులో తొలిసారిగా తండ్రితో కలిసి చిన్ని కృష్ణుడి వేషధారణలో కళారంగ ప్రవేశం చేశారు. జాంబవ పురాణం, భాగవతం, రామాయణం వంటి కథలను ప్రదర్శనల రూపంలో చెప్పడమే చిందు యక్షగానం. చిన్ననాటి నుంచి ఈ కళపై మక్కువతో 5 దశాబ్ధాలుగా దాదాపుగా 19వేల ప్రదర్శనలు ఇస్తూ వస్తున్నారు. సమ్మయ్య లోహితాంకుడు, ప్రహ్లాదుడు, సిరియాలుడు, బాలవద్దిరాజు పాత్రల్లో ఎక్కువగా ప్రదర్శనలు ఇచ్చేవారు. అంతేకాకుండా సత్యహరిశ్చంద్ర, కీచక, కంసుడు, శ్రీకృష్ణుడు, అర్జునుడు, దుర్యోధనుడు, రావణబ్రహ్మ పాత్రల్లో అద్భుతంగా ఒదిగిపోతారు. గడ్డం సమ్మయ్యకు వరంగల్ జిల్లా పర్వతగిరికి చెందిన ముత్తిలింగం కుమార్తె శ్రీరంజనితో 1983లో వివాహం జరిగింది. సమ్మయ్యకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. పెద్దకుమారుడు సోమరాజు చిందు కళలోనే ఉన్నారు.



గడ్డం సమ్మయ్య

వెక్కిరింపులనే మెట్లుగా చేసుకొని..

చిందు యక్షగాన కళా విభాగంలో పద్మశ్రీ పురస్కారం పొందిన సమ్మయ్య ముందు నుంచి అనేక అవమానాలు, వెక్కిరింపులను ఎదుర్కొన్నారు. చిన్న వయస్సులో వేదికలు ఎక్కి ప్రదర్శనలు ఇవ్వడం, స్త్రీ పాత్రల్లో నటించడం కారణంగా ఒత్తుగా జుట్టు పెంచుకోవాల్సి వచ్చేది. ఈ క్రమంలో పలు చోట్లకు వెళ్లినప్పుడు అవమానాలు ఎదురైన సంఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ నమ్ముకున్న కళను బతికిస్తూనే ఆసక్తి ఉన్న యువకులకు శిక్షణ ఇస్తూ ఆయన జాతీయ స్థాయిలో ఎదిగారు.

2017లో చేజారిన 'పద్మశ్రీ'...

సమ్మయ్యకు 2017లోనే పద్మశ్రీ పురస్కారం చేజారింది. అప్పట్లో రాష్ట్రం నుంచి పద్మశ్రీ పురస్కారాలకు తెలంగాణ నుంచి 47 మంది పేర్లను కేంద్రానికి పంపగా అందులో సమ్మయ్య పేరు ఉంది.

కానీ.. అప్పట్లో చేజారిన పురస్కారం ఇప్పుడు వరించింది. 1985లో జనగామ మునిసిపల్ కార్యాలయంలో తెలుగు విజ్ఞాన పీఠం ఆధ్వర్యంలో ఒగ్గుకథ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

- 1998లో నెహ్రూ యువకేంద్రం ద్వారా కళా ప్రదర్శనలు ఇచ్చే అవకాశం లభించింది.
- 9 మంది బృందంతో జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనలిచ్చారు. 1991లో ఆలిండియా రేడియాలో 80 ప్రదర్శనలు, దూరదర్శన్‌లో 90 ప్రదర్శనలిచ్చారు.
- సాంస్కృతిక, పర్యాటక శాఖలో సుమారు 4000 ప్రదర్శనలు ఇవ్వడమే కాకుండా ఢిల్లీ, ఒడిషా, మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లోనూ అనేక ప్రదర్శనలు ఇచ్చారు. కాగా.. సమ్మయ్య సేవలకు గాను 2009లో ఆయన 'కళారత్న' బిరుదును అందుకున్నారు.



కేయూ హాస్టల్స్ ఆఫీస్ సూపరింటెండెంట్‌గా రజిత

కేయూ క్యాంపస్, జనవరి 25: కాకతీయ యూనివర్సిటీ హాస్టల్స్ ఆఫీస్ సూపరింటెండెంట్‌గా రజితను నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశా రు. ఇటీవల ఏసీబీ దాడుల్లో లంచం తీసుకుంటూ పట్టుబడిన ఏఆర్ క్రిష్ణయ్య వర్సిటీ హాస్టల్స్ ఆఫీస్‌లో పనిచేసేవారు. క్రిష్ణయ్య సస్పెన్షన్ తర్వాత వర్సిటీ హాస్టల్స్ ఆఫీస్‌లో ఏఆర్, సూపరింటెండెంట్‌ను నియమించకపోవడంతో పరిపాలనపరమైన ఇబ్బందులు తలెత్తాయి. దీంతో వర్సిటీ పరిపాలన అధికారులు రజితను నియమించారు.



రాజ్యాంగమే దేశ రక్షణకు కవచం

రాజ్యాంగ సద్భావన ర్యాలీలో ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి


అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న హరికోట్ల రవి

వడ్డెపల్లి, జనవరి 25 : భారత రాజ్యాంగమే దేశ రక్షణకు కవచమని వరంగల్ ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి అన్నారు. ఓటర్ల దినోత్సవం, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ మాల మహానాడు, వివిధ కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ ములుగురోడ్‌లోని మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం నుంచి హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం వరకు భారత రాజ్యాంగ సద్భావన ర్యాలీని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ప్రపంచంలోని అన్ని దేశాల కంటే భారతదేశం అత్యంత పెద్ద ప్రజాస్వామిక దేశమని అన్నారు. మన దేశానికి రాజ్యాంగం అవసరమైనప్పుడు దేశంలో మేధావిగా ఉన్న అంబేద్కర్ రాజ్యాంగాన్ని తన భుజస్కంధాలపై వేసుకొని ప్రజాస్వామ్యదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అని కొనియాడారు. రాజ్యాంగంలో అన్ని వర్గాలకు, వ్యవస్థలకు సమానమైన హక్కులు కల్పించారని అన్నారు. గ్రామగ్రామాన రాజ్యాంగంలోని గొప్పతనాన్ని వివరించాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా పొందిన ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా సమాజంలోని పౌరులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు, పొలిట్ బ్యూరో చైర్మన్ అసోదా భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, బీసీ నాయకులు క్రాంతి, ప్రవీణ్, వెంకన్న, మాల మహానాడు నేతలు అంకేశ్వరపు రాంచందర్‌రావు, బొల్లం రామ్‌కుమార్, నాగరాజు, ఉదయ్, పొనుగంటి లక్ష్మీనారాయణ, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కేయూకు ఐసెట్-24 నిర్వహణ

జూన్ 4, 5 తేదీల్లో పరీక్షలు

కేయూ క్యాంపస్, జనవరి 25: 2024-25 ఏడాదికిగాను రాష్ట్ర వ్యాప్తంగా ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే టీఎస్ఐసెట్-24 నిర్వహణ బాధ్యతలు ఈ దఫా మళ్లీ కేయూకే దక్కింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రవేశ పరీక్షలకు షెడ్యూల్‌ను ప్రకటించారు. షెడ్యూల్‌లో భాగంగా ఈ దఫా వరంగల్ కాకతీయ యూనివర్సిటీకే టీఎస్ఐసెట్-24 నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంతోపాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి వరుసగా పదిసార్లు కాకతీయ యూనివర్సిటీకే టీఎస్ఐసెట్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 4, 5 తేదీల్లో టీఎస్ఐసెట్-24 ప్రవేశ పరీక్షల నిర్వహిస్తామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి షెడ్యూల్‌ను ప్రకటించింది. కాకతీయ యూనివర్సిటీకే టీఎస్ఐసెట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించడంపై వర్సిటీ ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేశారు.













భర్త వేధింపులు తాళలేక

భార్య ఆత్మహత్య

చిత్రహింసలు పెట్టి చంపారని మృతురాలి బంధువుల ఆందోళన



ప్రవీణ్ ఇంటి ఎదుట ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు



స్వరూప (ఫైల్)

చెన్నారావుపేట, జనవరి 25: భర్త వేధింపులు తాళలేక భార్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని జల్లి తండాలో గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే తండాకు చెందిన జర్పుల ప్రవీణ్‌కు ముగ్దుంపురం తండాకు చెందిన భూక్య మల్లికాం బ- లాక దంపతుల కుమార్తె స్వరూప(40)తో 24 ఏళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి కుమారుడు వంశీ, కుమార్తె చందనలున్నారు. కుమారుడు వంశీ 5 నెలల కిందట ప్రేమం వివాహం చేసుకున్నాడు. మృతురాలి భర్త ప్రవీణ్ ప్రతీ రోజు మద్యం తాగి వచ్చి భార్య స్వరూపను తిడుతూ, కొడుతూ వేధించేవాడు. ఈ విషయంలో స్వరూప గతంలో రెండుసార్లు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నం చేసింది. అలాగే కుమారుడు వంశీ ప్రేమ వివాహం విషయంలోనూ భార్య స్వరూపను తరుచూ వేధింపులకు గురిచేస్తున్నాడు. కాగా, బుధవారం సాయంత్రం భర్త ప్రవీణ్ భార్య స్వరూపతో మళ్లీ గొడవ జరిగింది. నానాబూతులు తిడుతూ స్వరూపు తిట్టి కొట్టాడు. దీంతో తీవ్ర మనస్తాపంతో స్వరూప పురుగుల మందు ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే చుట్టుపక్కలవారు గమనించి చికిత్స నిమిత్తం గమనించి చికిత్స కోసం నర్సంపేట ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తల్లి మల్లికాంబ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నెక్కొండ సీఐ హతీరాంనాయక్, ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

కాగా జర్పుల ప్రవీణ్ తన కూతురు స్వరూపను నిత్యం మద్యం సేవించి వచ్చి వేధింపులకు గురి చేసేవాడని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపించారు. అంతేకాకుండా కూతురు శరీరంపై గాయాలున్నయని అతడిపై చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులతో వాగ్వాదానికి దిగారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలకు నచ్చజెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఎలాంటి గొడవలు కాకుండా స్వరూప అంత్యక్రియలను నిర్వహించారు.



వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు



జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

వనదేవతలకు కొనసాగుతున్న మొక్కులు

మేడారం, జనవరి 25 : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఫిబ్రవరి 21 నుంచి మహాజాతర జరగనుండగా వివిధ ప్రాంతాల నుంచి గురువారం భారీ సంఖ్యలో తరలి వచ్చి ముందస్తుగా తల్లులను దర్శించుకున్నారు. సుమారు లక్షల మంది వనదేవతలకు మొక్కులు సమర్పించుకున్నారని దేవాదాయ శాఖ ఈవో రాజేంద్రం తెలిపారు. మేడారం చేరుకున్న భక్తులు ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించారు. అనంతరం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను దర్శించుకున్నారు. పూలు, పండ్లు, పసుపు కుంకుమ, చీరె సారె, కొబ్బరికాయలు, బెల్లం(బంగారం) సమర్పించుకున్నారు. చల్లగా చూడాలని తల్లులను మొక్కుకున్నారు.

ప్రేమ విఫలమై మనస్థాపంతో

యువకుడి ఆత్మహత్య

మృతుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాసి

హనుమకొండ క్రైం, జనవరి 25: క్రిమిసంహారక మందు తాగి చికిత్స పొందుతూ చెక్క శ్రీకాంత్ (26) అనే యువకుడు బుధవారం రాత్రి మృతి చెందాడు. హనుమకొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్ కొంతకాలంగా హనుమకొండ పోచమ్మకుంటలో ఉంటూ ములుగురోడ్డులోని అజరా ఆస్పత్రిలో ఏసీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. రెండేళ్లుగా హనుమకొండలో ఉంటున్న ఓ యువతితో ప్రేమలోపడ్డాడు. సదరు యువతి శ్రీకాంత్ ప్రేమను నిరాకరించి ఇటీవల మరో వ్యక్తితో పెళ్లి చేసుకుని వెళ్లిపోయింది. దీంతో మనస్థాపం చెందిన శ్రీకాంత్.. ఈ నెల 20న భద్రకాళి చెరువు సమీపంలోని వెళ్లి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అక్కడి వారు చూసి పోలీసులకు ఫోన్ చేయడంతో 108 సహాయంతో అజరా ఆస్పత్రిలో నాలుగు రోజులుగా చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి సోదరుడు చెక్క సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు. తన తమ్ముడి మృతికి ప్రేమేకారణమని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

దాడి కేసులో మూడేళ్ల జైలు శిక్ష

నర్సింహులపేట, జనవరి 25: దాడి కేసులో ఒకరికి మూడేళ్ల జైలుశిక్షతో పాటు రూ.2వేలు జరిమానా విధిస్తూ తొర్రూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సరిత తీర్పును గురవారం వెల్లడించారు. ఎస్సై జి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం. జయపురంలో 2015లో ఇంటి ప్రహరీ విషయంలో నేలకుర్తి మోహన్‌రెడ్డి, నేలకుర్తి బుచ్చిరెడ్డి మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో మోహన్‌రెడ్డి పారతో దాడి చేసిన ఘటనలో బుచ్చిరెడ్డి తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరిపి కోర్టుకు సమర్పించిన సాక్షాధారాలను విచారించిన జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ సరిత నిందితుడు నేలకుర్తి మోహన్‌రెడ్డికి రూ.2వేలు జరిమానా విధిస్తూ, మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించినట్లు తెలిపారు. సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన సీఐ సత్యనారాయణ, ఎస్సై సతీష్, కోర్టు కానిస్టేబుల్ డీఎస్పీ వెంకటేశ్వరబాబు అభినందించారు.

దేవాలయాల్లో చోరీకి పాల్పడిన

నిందితుల అరెస్టు



స్వాధీనం చేసుకున్న దేవుడి వాహన విగ్రహాలతో డీఎస్పీ వెంకటేశ్వరబాబు, పోలీసు అధికారులు

తొర్రూరు, జనవరి 25 : తొర్రూరు డివిజన్ పరిధిలోని మరిపెడ, తొర్రూరు, దంతాలపల్లి మండలాల్లోని గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడిన నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ వెంకటేశ్వరబాబు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలానికి చెందిన ఆరుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడ్డారు. వారు మహబూబాబాద్ జిల్లాలో దంతాలపల్లి మండలం పెద్దముప్పారంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, తొర్రూరు మండలం మాటేడు వేణుగోపాలస్వామి, అమ్మాపురం సీతారామచంద్రస్వామి, మరిపెడ మండలం గుండెపుడిలోని సీతారామస్వామి ఆలయాల్లో దేవుడి విగ్రహాలను ఊరేగింపు సమయంలో చేపట్టే ఉత్సవవిగ్రహాలు, గరుడవాహనం, అశ్వ వాహనం, ఇత్తడి గొడుగు, దివిటీలు దొంగిలించేవారు. నకిరేకల్ మండల కేంద్రానికి చెందిన చింతల పుల్లారావు అనే పాత ఇనుప సామాను కొనుగోలు వ్యక్తికి విక్రయిస్తారు.

మరిపెడ మండలంలోని ఎల్లంపేట శివారు జమ్మికుంట తండాలో ట్రాన్స్‌ఫారం, కాపర్ వైరు కూడా దొంగిలించి విక్రయించగా గుండెపుడి ఆలయ ఆవరణలో దొంగతనం చేసినపుడు పోలీసులు విచారణ చేపట్టగా మహిళలు కూడా ఈ దొంగతనం చేసినట్లు గుర్తించి డివిజన్ పరిధిలోని సీఐల ఆదేశాల మేరకు పోలీసులు టీమ్‌గా ఏర్పడి విచారణ చేపట్టారు. నిందితులు ఉపయోగించిన ఆటో సీసీ కెమెరాలో కనిపించడంతో గురువారం తొర్రూరు ఎస్సై సతీష్ వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితులు ఆవుల సంజీవ, నాగిళ్ల నాగరాజు, ఎడ్ల వెంకటమ్మ, ఎడ్ల పున్నమ్మ, నాగిళ్ల దుర్గ, గోపగాని రాజమ్మ ఆరుగురు చింతల పుల్లారావుతో కలిసి వెళ్తుండడంతో సమాచారం మేరకు పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. వీరి వద్ద నుంచి రూ.60 వేల నగదు, రెండు క్వింటాల ఇత్తడి విగ్రహాలు, కాపర్‌వైరు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన పోలీసులకు డీఎస్పీ రివార్డులు అందజేశారు. సీఐ లు కరుణాసాగర్, సత్యనారాయణ, ఎస్సైలు సతీష్, తహేర్‌బాబా, జగదీష్, సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయురాలి సస్పెన్షన్

కమలాపూర్, జనవరి 25: కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న జె.విజయ అనే ఉపాధ్యాయురాలిని గురువారం విధుల నుంచి సస్పెండ్ చేశామని మండల విద్యాధికారి రాంకిషన్‌రాజు తెలిపారు. విధుల పట్ల ఉపాధ్యాయురాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, విద్యార్థులకు సరిగా పాఠాలు చెప్పడంలేదని, విధులకు సక్రమంగా హాజరుకావడంలేదని, పాఠశాలలోని తోటి ఉపాధ్యాయులను, ఎస్ఎంసీ చైర్మన్‌ను, సర్పంచ్‌ను, గ్రామస్తులను అసభ్య పదజాలంతో దూషించిందన్నారు. దీంతో ఉపాధ్యాయురాలిపై టీపీటీఎఫ్ నాయకులు, ఎస్ఎంసీ చైర్మన్, గ్రామ సర్పంచ్, పీటీఏలు ఫిర్యాదు చేయడంతో జిల్లా విద్యాధికారి ఎమ్డీ అబ్దుల్‌హై విచారణకు ఆదేశించారని ఆయన తెలిపారు. డీఈవో ఆదేశాల మేరకు ఈనెల 22న పాఠశాలలో విచారణ జరిపామని ఆయన తెలిపారు. విచారణ నివేదికను జిల్లా విద్యాధికారికి సమర్పించడంతో నివేదిక ఆధారంగా ఉపాధ్యాయురాలిని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేశారని ఆయన తెలిపారు.

పుష్‌పుల్ రైలు ఢీకొని విధుల్లో ఉన్న కీమెన్ మృతి



మృతుడు కీమెన్ రాజు



సంఘటనకు ముందు కీమెన్ రాజు

గిర్మాజిపేట, జనవరి 25 : విధి నిర్వహణలో భాగంగా రైల్వేట్రాక్ చెక్ చేస్తున్న రైల్వే కీమెన్ వల్లెపు రాజు (38) పుష్‌పుల్ రైలు ఢీకొని దుర్మరణం చెందిన విషాద ఘటన గురువారం వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. వరంగల్ జీఆర్‌పీ సీఐ జి.నరేష్ విలేఖరులకు తెలిపిన ప్రకారం ఈ సంఘటనా వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ రైల్వేస్టేషన్‌లోని సీనియర్ సెక్షన్ ఇంజనీయర్ 3వ యూనిట్‌లో పనిచేస్తున్న కీమెన్ వల్లెపు రాజు రోజు వారి డ్యూటీలో భాగంగా గురువారం ఉదయం డ్యూటీ ఎక్కాడు. విధి నిర్వహణలో భాగంగా రాజు మూడో లైన్ ట్రాక్ చెక్ చేస్తు చింతల్‌పల్లి వైపు ట్రాక్‌పై బయలుదేరాడు. ఉదయం గంటల ప్రాంతంలో వంచనగిరి రైల్వేగేటు సమీపంలో వరంగల్ నుంచి డోర్నకల్ వెళ్తున్న పుష్‌పుల్ రైలు వెనుక నుంచి ఢీ కొట్టింది. పొగమంచు కారణంగా రైలు రాకను ఆలస్యంగా గుర్తించిన రాజు, రైలు హారన్ విని పక్కకు వెళ్లేందుకు కంకర కుప్ప ఎక్కగా జారడంతో రైలు ఢీ కొట్టింది. అదే సమయంలో డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్తున్న రైల్వే పోర్టర్ కుమారస్వామి మృతుడు తన సోదరుడు రాజుగా గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారమిచ్చాడు. ఎస్సై ఎం.అయిలయ్య సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఎంజీఎం మార్చురికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించి, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేష్ తెలిపారు. తండ్రి స్వచ్చంద పదవి విరమణ స్థానంలో రాజు కీమెన్‌గా ఉద్యోగం చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య కవిత, కుమారుడు, కూతురు, తల్లిదండ్రులు ఉన్నారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా మహేందర్‌రెడ్డి

- మాజీ డీజీపీకి అత్యంత కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, హైదరాబాద్ సిటీ, జనవరి 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకంలో అత్యంత కీలకమైన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)కు కొత్త సారథి వచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరుసగా ప్రశ్నపత్రాల లీకేజీతో అప్రదిష్టపాలైన సంస్థకు.. రిటైర్డ్ పోలీస్ బాస్ అధిపతిగా నియమితులయ్యారు. ఎన్నికల్లో ప్రకటించిన విధంగా.. కమిషన్‌ను ప్రక్షాళన చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగువేసింది. టీఎస్‌పీఎస్సీ పగ్గాలను మాజీ డీజీపీ ముది రెడ్డి మహేందర్‌రెడ్డికి అప్పగించింది. సభ్యులుగా రిటైర్డ్ ఐఏఎస్ అనితారాజేంద్ర, ఇండియన్ పోస్టల్ సర్వీస్ రిటైర్డ్ అధికారి అమీర్ ఉల్లాఖాన్, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ నర్రి యాదయ్య, విద్యుత్తు శాఖకు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యరబడి రామ్మోహన్ రావు, కాంగ్రెస్ నాయకురాలు పాల్వాయి రజనీకుమారిని నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు గవర్నర్ తమిళిసై గురువారం ఆమోదం తెలిపారు. ఆ వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా, చైర్మన్, సభ్యులు

పదవీ బాధ్యతలు చేపట్టిన తేదీ నుంచి ఆరేళ్ల పాటు లేదా 62 ఏళ్ల వయసు నిండేలోపు పదవుల్లో ఉంటారు. ఈ నిబంధనల్లో ఏది ముందు వర్తిస్తే అది అమలవుతుంది. మరోవైపు ఈ ఆరుగురిలో ఓసీ, బీసీ సామాజికవర్గాలకు చెందినవారు ఇద్దరు ఉండగా, ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం కల్పించారు. టీఎస్‌పీఎస్సీకి చైర్మన్‌తో కలిపి మొత్తం 11 మందిని నియమించవచ్చు. ప్రస్తుతం చేపట్టినవి పోగా.. ఇంకా ఐదుగురిని నియమించే అవకాశం ఉంది. వీటిపైనా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

భుజాలపై చాలా పెద్ద బాధ్యత

బీఆర్ఎస్ హయాంలో టీఎస్‌పీఎస్సీ తీవ్ర విమర్శలకు గురైంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం సంస్థ పేరును మసకబార్చింది. నిరుద్యోగుల ఆత్మహత్యల నేపథ్యంలో కమిషన్ దోషిగా నిలవాల్సి వచ్చింది. దీంతో అప్పటి చైర్మన్ జనార్దన్‌రెడ్డి, సభ్యులు రాజీనామా చేయాలంటూ విపక్ష నేతలు, ఓయూ విద్యార్థి సంఘాలు, నిరుద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. అయినా, బీఆర్ఎస్ ప్రభుత్వం వారిని కొనసాగించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. జనార్దనరెడ్డి, నలుగురు సభ్యులు వైదొలగారు. మిగతా ఇద్దరిలో ఒకరు ఇటీవల రాజీనామాను గవర్నర్‌కు పంపారు. మరొకరు ఇంకా వైదొలగలేదు. కాగా, టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ప్రకటించారు. కొత్త కమిషన్ ఏర్పాటయ్యాక ఏడాది లోపు 2 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. టీఎస్‌పీఎస్సీ పారదర్శకంగా, పకడ్బందీగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ నేపథ్యంలో మహేందర్‌రెడ్డితో పాటు సభ్యులపై చాలా పెద్ద బాధ్యత ఉంది.



వ్యవసాయ కుటుంబం..

మహేందర్‌రెడ్డిది ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కిష్టాపురం గ్రామం. వ్యవసాయ కుటుంబానికి చెందిన నారాయణరెడ్డి, అచ్చమ్మలకు 1962 డిసెంబరు 3న జన్మించారు. నల్లగొండ జిల్లా సర్వేల్ గురుకులంలో ప్రాథమిక, కూసుమంచిలో హైస్కూల్ విద్యను అభ్యసించారు. నాగార్జున సాగర్ గురుకుల కళాశాలలో ఇంటర్, వరంగల్ రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీ (ఆర్ఈసీ) నుంచి 1984లో బీటెక్ సివిల్ పూర్తి చేశారు. ఢిల్లీ ఐఐటీలో ఎంటెక్ చదివారు. 1986లో మొదటి ప్రయత్నంలోనే సివిల్స్ సాధించారు. విశాఖపట్నం, గోదావరిఖని, గుంటూరులో ఏఎస్పీగా, బెల్లంపల్లి అడిషనల్ ఎస్పీగా, నిజామాబాద్, కర్నూలు జిల్లాల్లో ఎస్పీగా పనిచేశారు. హైదరాబాద్ కమిషనరేట్‌లో ఈస్ట్ జోన్ డీసీపీ, జాతీయ పోలీస్ అకాడమీలో అసిస్టెంట్, డిప్యూటీ డైరెక్టర్‌గా సేవలందించారు. 2003-07 మధ్య సైబరాబాద్ కమిషనర్‌గా కొనసాగారు. గ్రేహౌండ్స్, ఇంటిలిజెన్స్ చీఫ్‌గా చేసిన మహేందర్‌రెడ్డి 2014-17 నడుమ హైదరాబాద్ సీపీగా, 2017-22లో డీజీపీగా బాధ్యతలు నిర్వర్తించారు. పోలీసింగ్‌లో టెక్నాలజీకి పెద్దపీట వేశారు.

విద్యావంతుల ఇంటి నుంచి..



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఫిల్మ్‌నగర్‌కు చెందిన 58 ఏళ్ల అమీర్ ఉల్లాఖాన్‌ది వీరిది విద్యావంతుల కుటుంబం. 1983 బ్యాచ్ ఇండియన్ పోస్టల్ సర్వీసు అధికారి. 1995లో వీఆర్ఎస్ తీసుకున్నారు. తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ, యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(యూఎన్‌డీపీ)లో పనిచేశారు. ఉర్దూ వర్సిటీ, ఐఎస్‌బీ, నల్సార్, ఎంసీహెచ్ఆర్‌డీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. విద్య, ఆర్థిక రంగాలపై కథనాలు రాశారు.

ఉత్తమ అధికారిగా..



రిటైర్డ్ ఐఏఎస్ అనితారాజేంద్ర ఓయూలో ఎంఏ, ఎల్ఎల్ఎం చదివారు. 1963 ఫిబ్రవరి 4న జన్మించారు. 1998లో సివిల్స్ సాధించారు. 2011-12లో మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా, 2012లో ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా, 2013-14లో ఏపీఐడీసీ వీసీ అండ్ ఎండీగా, 2015లో మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా, 2015-18లో హోం శాఖ కార్యదర్శిగా, 2018-20లో బీసీ సంక్షేమ శాఖ కమిషనర్‌గా, 2020-22లో పశు సంవర్ధక శాఖ కార్యదర్శిగా పనిచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రెండుసార్లు అవార్డు పొందారు. అనితా గౌడ వర్గానికి చెందినవారు.

విద్యుత్తు శాఖ నుంచి..



విద్యుత్తు శాఖలోని జల విద్యుత్తు విభాగంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు యరబడి రామ్మోహన్‌రావు. ఎరుకల (ఎస్టీ) సామాజిక వర్గానికి చెందినవారు. 1963లో జన్మించిన ఆయన 1984లో ఆంధ్రా యూనివర్సిటీ నుంచి బీఈ చదివారు.

సీనియర్ ప్రొఫెసర్..



యాదయ్య 1964 ఫిబ్రవరి 10న జన్మించారు. జేఎన్‌టీయూహెచ్‌లో ఎలక్ట్రానిక్స్ సీనియర్ ప్రొఫెసర్. 1988లో బీఈ, 1991లో ఎంటెక్, 2000లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. 2008-12 వరకు జేఎన్‌టీయూలోని ఈఈఈ విభాగం హెచ్‌వోడీగా, 2013-14లో సీఈహెచ్ విభాగం వైస్ ప్రిన్సిపల్‌గా, 2014-15లో ప్రిన్సిపల్‌గా, 2015-19 వరకు రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఎంసెట్ కన్వీనర్‌గా పనిచేశారు. ఈయన కురుమ వర్గానికి చెందినవారు.

గ్రూప్-1 కొలువు వదిలి..



దళిత వర్గానికి చెందిన రజనీ 1972లో జన్మించారు. ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎల్ఎల్‌బీ, బీఈడీ చదివారు. 2000 సంవత్సరంలో గ్రూప్-1 సాధించారు. 2004 వరకు ఖైరతాబాద్ సర్కిల్ మునిసిపల్ కమిషనర్‌గా పని చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఉమ్మడి ఏపీ సీఎంగా ఉండగా.. ఆయన ప్రోత్సాహంతో టీడీపీలో చేరారు. ఆ ఏడాది సూర్యాపేటలో, 2014లో తుంగతుర్తి నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2023 అక్టోబరు 18న రేవంత్‌రెడ్డి పిలుపుతో కాంగ్రెస్‌లో చేరారు.



ఇక.. వేగంగా

పోస్టుల భర్తీ!

- టీఎస్‌పీఎస్సీకి కొత్త రూపుతో ఉద్యోగార్థుల్లో ఆశాభావం
- ప్రభుత్వ చొరవపై హర్షం

హైదరాబాద్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ)ను గాడిన పెట్టే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ పట్ల ఉద్యోగార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చైర్మన్, సభ్యులను నియమించి టీఎస్‌పీఎస్సీకి కొత్త రూపు తీసుకురావడంతో ఇక ఉద్యోగాల భర్తీనే తరువాయి అని ఆశగా ఎదురు చూస్తున్నారు. నిజానికి, గత ప్రభుత్వ హయాంలో టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్ 1, 2 సహా వివిధ పోస్టులకు పరీక్షలు జరిగాయి. కానీ, పేపర్ లీకేజీలు, పరీక్షకు హాజరైన అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకోకపోవడం తదితర కారణాల వల్ల ఆయా పరీక్షలు రద్దు అయ్యాయి. దీంతో టీఎస్‌పీఎస్సీ అప్రతిష్ఠ మూటకట్టుకోగా ఉద్యోగార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనపై నిరుద్యోగులకు హామీనిచ్చింది. అధికారం చేపట్టిన వెంటనే బోర్డును ప్రక్షాళన చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని స్పష్టం చేసింది. ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనపై దృష్టి సారించింది. చైర్మన్, సభ్యుల ఎంపిక కోసం అనుభవజ్ఞులు, మేధావులతో ఓ కమిషన్ ఏర్పాటు చేసింది. అలాగే, వివిధ రాష్ట్రాల్లోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పనితీరు అధ్యయనానికి ఐఏఎస్ అధికారులను రెండు బృందాలుగా కేరళ, ఢిల్లీ పంపింది. ఢిల్లీలోని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహణపై ప్రత్యేకంగా అధ్యయనం చేయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా యూపీఎస్సీ అధికారులతో స్వయంగా మాట్లాడారు. మొత్తంగా రాజకీయ ప్రమేయం లేకుండా చైర్మన్, సభ్యులను ఎంపిక చేసి జాబితాను గవర్నర్‌కు పంపగా వెంటనే ఆమోదం లభించింది. దీంతో కమిషన్ పూర్తి స్థాయిలో ఏర్పాటైంది. దీంతో ఉద్యోగాల భర్తీ ఇక పారదర్శకంగా జరుగుతుందని ఉద్యోగార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నియామకాల్లో సామాజిక న్యాయం

టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకం విషయంలో దాదాపు అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం దక్కింది. చైర్మన్‌గా నియమితులైన మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి ఓపెన్ కేటగిరి, రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అనితా రామచంద్రన్, కుర్మ కులానికి చెందిన నర్రి యాదయ్య, ఎస్టీ (ఎరుకుల) సామాజిక వర్గానికి చెందిన రామ్మోహన్ రావు, ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన గ్రూప్-1 అధికారిగా పనిచేసి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న పాల్వాయి రజని, ఇండియన్ పోస్టల్ సర్వీస్‌లో పని చేసిన అమీరుల్లాఖాన్ (ముస్లిం మైనార్టీ కోటాలో) సభ్యులుగా నియమితులయ్యారు. వీరంతా ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో పని చేశారు.

ఆంధ్రజ్యోతి WARANGAL CITY 8

వరంగల్ సిటీ

● వరంగల్ ● ఖిలావరంగల్ ● గీసుగొండ ● సంగెం

శుక్రవారం 26 జనవరి 2024



చాక్‌పీస్‌పై రిపబ్లిక్ డే ఉత్సవాల చిత్రీకరణ

చెన్నారావుపేట, జనవరి 25: మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో పనిచేస్తున్న సంధ్య అనే ఉపాధ్యాయురాలు చాక్‌పీస్‌పై రిపబ్లిక్ డే ఉత్సవాలను గురువారం చిత్రీకరించారు. రిపబ్లిక్ వేడుకలకు స్వాగతం పలుకుతూ వీర జవాన్‌తో పాటు తివర్ణ పతాకాన్ని శాంతి ప్రతీరూపమైన పావురాన్ని తన మైక్రో ఆర్ట్‌తో చిత్రీకరించారు. అంతేగాకుండా రిపబ్లిక్‌డే ఉత్సవాల పై పలువురు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ పాఠశాల యాజమాన్యం, ఇతర ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.



సంధ్య



గవర్నర్‌తో తేనీటి విందుకు ఆహ్వానం

మంగ్త్యా తండా సర్పంచ్, ఎంపీడీవోకు పిలుపు



సర్పంచ్, ఎంపీడీవోను అభినందిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

పర్వతగిరి, జనవరి 25: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌తో జరిగే తేనీటి విందుకు సర్పంచ్, ఎంపీడీవోకు గురువారం ఆహ్వానం అందింది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని మంగ్త్యాతండాలో అమృత్ సరోవర్ పథకం ద్వారా నీటి నిల్వ కోసం గ్రామస్థులు వర్షపు నీటిని ఒడిసిపట్టడానికి కుంటను తవ్వారు. దీంతో భూగర్భ జలాల నిల్వలు పెరిగి వ్యవసాయంతో పాటు పశువులు, ఇతర జంతువులకు నీటికొరత తీరింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 28, 2022న ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో తండాలో నిర్మించిన అమృత్ సరోవర్ నీటికుంట గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. కుంట నిర్మాణంలో ప్రముఖపాత్ర వహించిన సర్పంచ్ నేతావత్ ఈర్యానాయక్, పర్వతగిరి ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్‌కు గవర్నర్ ఇచ్చే తేనీటి విందుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గురువారం ఎంపీడీవో, సర్పంచ్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

అధ్వానంగా గొర్రెకుంట రోడ్

● గుంతలతో వాహనదారుల ఇక్కట్లు

● పట్టించుకోని బల్దియా, మార్కెట్ అధికారులు





ఏనుమాముల మార్కెట్ నుంచి గొర్రెకుంటకు వెళ్లే రోడ్డు దుస్థితి

వరంగల్‌టౌన్, జనవరి 25: ఏనుమాముల మార్కెట్ నుంచి గొర్రెకుంటకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. ఏళ్ల గడుస్తున్నా సమస్య పరిష్కారం కావడంలేదని వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు మార్కెట్ అధికారులు, అటు బల్దియా అధికారులు రోడ్డు నిర్మాణాన్ని పట్టించుకోవడం లేదంటూ ప్రజలు మండిపడుతున్నారు. ఏనుమాముల మార్కెట్ నుంచి రోజు వందలాది టన్నుల సరుకులు గొర్రెకుంట పరిధిలోని మిల్లులు, కంపనీలు, కల్లాలకు వాహనాల ద్వారా వ్యాపారులు ట్రాన్స్‌పోర్టు చేస్తుంటారు. అటు వైపున్న కాలనీలకు, గ్రామాలకు ప్రజలు ప్రయాణం చేయాలన్న రోడ్డు దుస్థితిని చూసి భయపడే పరిస్థితి దాపురించింది. రోడ్డు మోకాల్లోతు గుంతలు పడడంతో నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నామని, వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మార్కెట్ నిధులతో గతంలో రోడ్డు నిర్మాణం..

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న రోడ్లను మార్కెట్ అభివృద్ధి నిధులను ఖర్చుచేసి మార్కెట్ లింక్ రోడ్లను నిర్మించారు. అయితే ఇప్పుడా అవకాశం లేకుండా పోయింది. మార్కెటింగ్‌శాఖ లింక్ రోడ్ల నిర్మాణానికి నిధుల విడుదలను నిలిపివేసింది. దీంతో రోడ్లను నిర్మించాల్సిన బాధ్యత మునిసిపల్ కార్పొరేషన్‌పై పడింది. నిధులలేమితో ఉన్న మునిసిపల్ కార్పొరేషన్ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే మునిసిపల్ కమిషనర్ దృష్టి సారించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

రోడ్డును నిర్మించాలి



మార్కెట్ నుంచి గొర్రెకుంటకు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయమైంది. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలి. ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. రోడ్డు ఇంత అధ్వానంగా ఉన్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం లేదు. ఇకనైనా వాహనదారులు, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలి.

- లాసాని రవికుమార్, ఆటో డ్రైవర్

వాహనాలు పాడైపోతున్నాయి



రోడ్డు అధ్వన్నంగా ఉండడంతో మార్కెట్ నుంచి గొర్రెకుంట రోడ్‌లో లోడ్‌తో ఉన్న వాహనాలు, లేక ప్రయాణికులను తీసుకెళ్లాంటే వాహనదారులు కిరాయికి వస్తలేరు. ఈ రోడ్డు గుండా తిరిగే వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. అన్ని గుంతలు గుంతలు ఉండడంతో వాహనాలకు రిపేర్లకు వస్తున్నాయి. దీంతో మార్కెట్ నుంచి మిల్లుల వద్ద సరుకులు తీసుకువెల్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నాం. మోకాల్లోతు గుంతలు ఉన్నాయి.

- పుప్పాల ప్రవీణ్, కార్మికుడు

ప్రజాస్వామ్య పరిరక్షణ యువత బాధ్యత



ఓటరు చైతన్య యాత్ర నిర్వహిస్తున్న విద్యార్థులు

శంభునిపేట, జనవరి 25: ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణను యువత బాధ్యతగా తీసుకోవాలని రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శోభాదేవి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కళాశాలలో గురువారం ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదన్నారు. అనంతరం ఓటరు చైతన్య ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పీవో వీరంజన్ కుమార్, రజిత, మల్లారెడ్డి, సుధాకర్, మమత, రూపారాణి, అనిల్ కుమార్, ఎల్లస్వామి, హాలూనాయక్, అనిత పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

వరంగల్‌టౌన్, జనవరి 25: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు కేదాసి మోహన్ మాదిగలకు పిలుపునిచ్చారు. గురువారం కాశిబుగ్గలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆదేశాల మేర కు జిల్లా అధికార ప్రతినిధి కొమ్ముల భిక్షపతి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో మోహన్ మాట్లాడుతూ.. ఈనెల 29న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జోసఫ్, ప్రేమ్ సాగర్, చిన్న మోహన్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం న్యాయ సలహాదారుడిగా పరశురాములు

శంభునిపేట, జనవరి 25 : బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ వరంగల్ న్యాయసలహాదారుడిగా రంగశాయిపేటకు చెందిన మండల పరశురాములు ఎన్నికయ్యారు. ఈమేరకు గురువారం సంఘం గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు అప్పరాజు రాజు ఉత్తర్వులు జారీ చేశారు. బీసీల అభివృద్ధికి మండల పరశురాములు చేస్తున్న కృషిని గుర్తించి న్యాయసలహాదారుడిగా నియమిస్తున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర సలహాదారు తాళ్ళ రవి, బైరి రవికృష్ణ, అప్పరాజు రాజులకు పరశురాములు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి



సార్వత్రిక సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న రామస్వామి

గీసుగొండ, జనవరి 25: హమాలి కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు. గొర్రెకుంట హోల్‌సేల్ మార్కెట్ వద్ద ఆల్ హమాలీ కార్మికుల సమావేశం శంకర్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమించి కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రం తొలగించిందన్నారు. వాటి స్థానంలో కార్పొరేట్ యజమాన్యాలకు అనుకూలంగా ఉండే 4 కార్మిక లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం సార్వత్రిక సమ్మె కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అడుప యాదగిరి, రాజారపు శంకర్, సాయిలు, శ్రీను, యాకయ్య, నాని, సదానందం పాల్గొన్నారు.



విద్యుత్ కాంతులల్లో కలెక్టరేట్

గణతంత్ర వేడుకలకు కలెక్టరేట్ ముస్తాబు

వరంగల్ కలెక్టరేట్, జనవరి 25: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని కాళోజీ జంక్షన్‌లో గల వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం గురువారం విద్యుత్ కాంతులతో జాతీయ జెండాలతో ముస్తాబైంది. శుక్రవారం ఉదయం 8 గంటలకు జరిగే జాతీయ జెండా ఆవిష్కరణకు కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, జిల్లా అధికారులందరూ హాజరు కానున్నారు.

క్రీడాకారుల ఓటమి.. గెలుపునకు నాంది

ఫోర్త్ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ రాంబాబు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న అడిషనల్ కమాండెంట్

మామునూరు, జనవరి 25 : ఓటమి గెలుపునకు నాంది అని టీఎస్ఎస్‌పీ ఫోర్త్ బెటాలియన్ అడిషినల్ కమాండెంట్ రాంబాబు అన్నారు. మామునూరు టీఎస్ఎస్‌పీ ఫోర్త్ బెటాలియన్ కృష్ణవేణి ప్రతిభ స్కూల్‌లో నిర్వహించిన మూడురోజుల క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై పోటీల్లో గెలుపొందిన క్రీడా విజేతలకు రాంబాబు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ క్రీడాకారులు ఓటమి నుంచి పాఠం నేర్చుకుని గెలుపనకు పునాది వేసుకోవాలి సూచించారు. స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం పెరుగుందన్నారు. కార్యక్రమంలో మామునూరు బెటాలియన్ స్కూల్ పెరెంట్స్ కమిటీ చైర్మన్ ఇనుగాల జోగిరెడ్డి, దేశాయిపేట, మామునూరు, కాజీపేట, గోపాలపురం, స్కూల్స్ ప్రిన్సిపాల్స్ కళ్యాణ్ రామ్, సత్యనారాయణ, శిరీష, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నాఏరు.

పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య



భద్రు(ఫైల్)

సంగెం, జనవరి 25: పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని నల్లబెల్లి గ్రామశివారు తూర్పుతండాలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. తండాకు చెందిన మూడు భద్రు(45) అదే తండాకు చెందిన అరుణను 16 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. మద్యానికి బానిసైన భద్రు ఈనెల 24న రాత్రి మద్యం మత్తులో భార్యతో గొడవ పడ్డాడు. దీంతో ఆమె అదే తండాలోని పుట్టింటికి వెళ్లింది. తర్వాత భద్రు ఇంట్లో ఉన్న పురుగుల తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికులు భార్య అరుణకు సమాచారం అందించి, 108 వాహనంలో ఎంజీఎంకు తరలించగా అప్పటికే మృతిచెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



హైదరాబాద్‌కు తరలివెళుతున్న కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

వరంగల్‌టౌన్, జనవరి 25 : హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగే తెలంగాణ కాంగ్రెస్ బూత్ లెవల్ కన్వెన్షన్‌కు మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు గురువారం ఓసిటీ నుంచి బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. కార్యక్రమానికి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, టీపీసీసీ మెంబర్ నల్గొండ రమేష్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ పుష్ప, సిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న గౌడ్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి రాజేష్, సిలువేరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంగెం : హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లతో నిర్వహించిన సమావేశానికి గురువారం మండలం నుంచి రెండు ఆర్టీసీ బస్సుల్లో తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపెల్లి రమేష్, జనగాం రమేష్, అచ్చ నాగరాజు, ఆగపాటి రాజు, మడత కేశవులు, రజితరాజు, రాజేష్, భాస్కర్, సదయ్య పాల్గొన్నారు.

అందరికీ సమాన విద్య అందాలి

టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్‌గౌడ్



మధ్యకోటలో టీపీటీఎఫ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఖిలావరంగల్, నవంబరు 25: అందరికీ సమాన విద్య అందినప్పుడే సమసమాజ స్థాపన సాధ్యమౌతుందని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్‌గౌడ్ అన్నారు. గురువారం ఖిలావరంగల్ మధ్యకోటలోని ప్రభుత్వ సహాయక ఆర్యా బాలుర ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్న అనేక సమస్యల పరిష్కారం కోసం టీపీటీఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఫిబ్రవరి 11, 12 తేదీల్లో ఖమ్మం జిల్లాలో జరుగనున్న టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఖిలావరంగల్ మండల అధ్యక్షుడు బెల్లంకొండ పూర్ణచెందర్, ఆర్యా బాలుర ఉన్నత ప్రధానోపాధ్యాయుడు వి.రవి, ఉపాధ్యాయులు టి.నరేందర్, కె.సునీత, ఎం.ఉషారాణి, ఎన్.జ్యోతి పాల్గొన్నారు.

రూ.500 కోసం వృద్ధురాలి హత్య



ఈరమ్మ మృతదేహం

గూడూరు, జనవరి 25 : అవసరానికి తన సమీప బంధువుకు ఓ వృద్ధురాలు అప్పు ఇచ్చింది. తిరిగి ఆ డబ్బులు ఇవ్వాలని అడగడంతో కోపోద్రికుడై ఆమెను హత్య చేశాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కోబల్‌తండా శివారు మూడుగుడిసెల లైన్ తండాలో బుధవారం రాత్రి చోటు చేసుకొంది. గురువారం ఎస్సై రాణా ప్రతాప్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మూడు గుడిసెల లైన్‌తండాకు చెందిన తేజావత్ ఈరమ్మ (58) అదే తండాకు చెందిన వరుసకు బావఅయిన తేజావత్ స్వామికి వారం రోజుల క్రితం రూ.500 అప్పుగా ఇచ్చింది. తిరిగి ఆ డబ్బులు ఇవ్వమని గత మూడు రోజులుగా అడుగుతూ.. దుర్భాషలాడింది. దీంతో కోపోద్రికుడైన స్వామి బుధవారం రాత్రి ఈరమ్మ నిద్రిస్తుండగా, ఆమె ఇంటికి వెళ్లి ఇంటికి వెళ్లి గొంతునులిమి హత్య చేసినట్లు ఎస్సై వివరించారు. మృతురాలు కుమారుడు తేజావత్ వీరన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉత్తములు వీరే..

జిల్లా వ్యాప్తంగా 224మంది ఎంపిక

వరంగల్ కలెక్టరేట్, జనవరి 25: వరంగల్ జిల్లా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ఉత్తమ అవార్డుగ్రహీతలుగా జిల్లా యంత్రాంగం ఎంపిక చేసింది. జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న 224మంది ఉద్యోగులను ఎంపికచేశారు. వీరికి శుక్రవారం గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేయనున్నారు.

జిల్లా అధికారులు..

జడ్పీ సీఈవో రామిరెడ్డి, నర్సంపేట ఆర్‌డీవో కె.కృష్ణవేణి, పరిశ్రమ కేంద్రం జీఎం నర్సింహమూర్తి, డీపీఆర్‌వో ఆయుబ్ అలీ, ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్, జిల్లా సమాచార అధికారి జి.అప్పిరెడ్డి.

కలెక్టరేట్ కార్యాలయం..

ఎఫ్-సెక్షన్ సూపరింటెండెంట్ బి.విశ్వనారాయణ, డీటీ ఎన్.రంజిత్, డీటీ క్యాంప్ సూపరింటెండెంట్ ఐ.పవన్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఎమ్డీ హనీఫ్ ముస్తాఫా, కలెక్టర్ సీసీ శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్రసాద్, గన్‌మెన్ భాస్కర్, సబార్డినేట్ సురేందర్, పీహెచ్ వర్కర్స్ అనసూయ, పద్మ.

వరంగల్ డివిజన్..

తహసీల్దార్ ఎమ్డీ ఇగ్బాల్, వి.విజయ్‌సాగర్, నాయబ్ తహసీల్దార్ డి. సూర్య, గిర్దావర్లు జి.శారద, ఎం.కీర్తన, కె.చంద్రమోహన్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు కె.సునీత, ఎస్‌కే నజ్మా, వి.నాగేందర్, జి.నాగేందర్, కె. ప్రణీత్, టైపిస్టు కె.అనిత, సబార్డినేట్ శ్రీనివాస్, చైన్‌మెన్ చాంద్‌పాషా.

నర్సంపేట డివిజన్..

తహసీల్దార్ విశ్వప్రసాద్, సర్వేయర్ విద్యశ్రీ, ఎంపీఎస్‌వో సుగుణ, ఆర్ఐ హెచ్. నరేందర్, అసిస్టెంట్లు జూనియర్లు రాజ్‌కుమార్, కొమురయ్య, అడిషనల్ కలెక్టర్ సీసీలు టి.కుమార్, ఎం.రవికృష్ణ, సబార్డినేట్ యాదగిరి, డ్రైవర్ ప్రశాంత్

పోలీసు కమిషనర్ ఆఫీస్..

మామునురు సీఐ క్రాంతికుమార్, పోలీసు కానిస్టేబుళ్లు పీసీ 1213 రవికుమార్, ఎ.అరుణ, కె.విజయ్‌కుమార్, జి.రాకేష్, జి.పూర్ణచందర్, జి. యాకమ్మ, పి.వేణు, ఆర్.కిరణ్, రవీందర్‌రాజ్, ఖాజా నిజామొద్దీన్, ఈశ్వర్, సాంబయ్య, హరిక్రిష్ణ, ఎస్సై ప్రవీణ్‌కుమార్.

మామునూరు ..

ఆర్ఐ రాజ్‌కుమార్, జేఏ జి.హిమబిందు, హెచ్‌సీ పి. రమేష్, పీసీ దినేష్, ఫార్మాసిస్టు రమేష్‌కుమార్, హెచ్‌జీ శోభన్, పోలీసు ట్రెయినింగ్ కాలేజీ ఆర్ఎస్ఐ యుగంధర్, హెచ్‌సీ యాకు, పీసీ రాజేష్‌చారి.

ఇంటెలిజెన్స్ : జడ్ఎస్ఐ బి.వెంకటేశ్వర్లు, హెచ్‌సీ ఎమ్డీ హినాయత్, హెచ్‌సీ కె. వెంకటేశ్వర్లు.

ఎక్సైజ్ శాఖ: సూరింటెండెంట్ జి.సరిత, కానిస్టేబుళ్లు జగదీశ్వర్, స్వర్ణలత

గ్రేటర్ మునిసిపాలిటీ..

డిప్యూటీ కమిషనర్ ఎన్.క్రిష్ణారెడ్డి, సీపీ సీహెచ్. ప్రకాష్‌రెడ్డి, ఈఈ శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేష్, టీపీబీవో అవినాష్, ఏఈ సరిత, కృష్ణమూర్తి, సీహెచ్‌వో రమేష్

వైద్యశాఖ : దుగ్గొండి ఎంవో కిరణ్‌రాజ్, మెప్మా సునీత.

డీఆర్‌డీఏ ..

ఏడీ డీఆర్‌డీవో సాయిచరణ్, ఏపీడీ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈజీఎస్ఏపీవో కుమార్‌గౌడ్, పీఎం రమేష్, ఈజీఎస్ జేఈ గణేష్, టీఏ ప్రసాద్‌కుమార్, బీఎఫ్‌టీ గణేష్, సీవో అభిలాష్, విజయ్‌కుమారి, సురేందర్, వెంకట్రాజం.

సెర్ఫ్ డిపార్ట్‌మెంట్..

వి.ప్రేమ్‌రాజ్, పి.సుజాత, కె.మహేందర్, ఆర్.పావని, ఆర్.కిరణ్‌కుమార్

నర్సంపేట, వర్ధన్నపేట మెడికల్..

నర్సంపేట సర్జన్ మనోజ్‌లాల్, స్టాఫ్‌నర్సు తిరుమల, టీఏ గౌస్ అలీ, వర్ధన్నపేట సర్జన్ నర్సింహస్వామి, నర్సింగ్ ఎస్ పద్మశ్రీ ఏఎన్‌వో నాగరాణి.

ఎంజీఎం..

గుండె వైద్యులు మమతారెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ పి.రమాదేవి, జేఏ శారద, ఎంఎన్‌వో సాదిక్ పాషా.

సహకార శాఖ : డి.విమల, ఎం.సమత, ఎం.అనిల్ కుమార్, ఎం. మానస, పి.వినోద్.

మార్కెటింగ్ శాఖ : ఎమ్డీ. బియాబాని, జి.గంగాధర్, వి.స్వప్న.

ట్రెజరి శాఖ : సీహెచ్. క్రిష్ణప్రకాష్, ఎమ్డీ.పయ్యాజ్.

ఎస్సీ డెవలప్‌మెంట్ : ఎమ్డీ.ముజాహిద్ అలీ, కె.రవికుమార్, కె. సుకన్య

వ్యవసాయ శాఖ : వి.విజయచంద్ర, డి.మల్లయ్య, సీహెచ్.కృష్ణారెడ్డి, వి.భాస్కర్, బి.చందులాల్, లక్ష్మీకాంతారావు

పశుసంవర్ధక శాఖ : బి. నర్సింహరెడ్డి, వి.సోమశేఖర్, డి. సత్యనారాయణ, రామానుజం, భీమన్న.

చైల్డ్ వెల్ఫేర్ : పి.లక్ష్మీనారాయణ, బి.రేవతి.

ఆయుర్వేద ఆస్పత్రి : బి.వీరన్న, కె.రాధ

విద్యాశాఖ : బి.చక్రవర్తి, ఎన్.రంగయ్య, ఇ.రమణ

ఇంటర్మీడియేట్ : కె.శోభాదేవి, సీహెచ్.వెంకటయ్య, ఎమ్డీ రఫీ.

ట్రైబల్ వెల్ఫేర్ : బి.రాజయ్య, సీహెచ్.సుగుణ, బి. చంద్రయ్య

ఇరిగేషన్: నాసంరాజు, బి.వేణుగోపాల్, బి.స్నేహలత

జిల్లా పరిషత్..

జి.కిషన్, ఎన్. వీరేషం, సంతోష్, వెంకటేశ్వర్‌రెడ్డి, రవికుమార్, శ్రీపాల్, దుర్గాప్రసాద్, జయశ్రీ, పద్మ, కమాలొద్దీన్, రవికిరణ్‌ప్రసాద్, సరిత, ప్రభాకర్, రాజ్‌కుమాకుమార్.

డీపీవో.. పాక శ్రీనివాసులు, ఎన్. ప్రవంతి, ఎ. మహేష్, కె. సంతోష్ పి. రజినీకాంత్, సయ్యద్ ఇంతియాజ్ అహ్మద్, రాజ్‌కుమార్.

ప్లానింగ్ : సి.ప్రభాకర్, కె.మాధవి.

కేవీకే మామునూరు .. అరుణ్‌జ్యోతి, శశాంక్.

ఎన్పీడీసీఎల్ : బి.రాజయ్య, ఇ.దయాకర్, యు.రాజు, నర్సింహరావు.

లీడ్ బ్యాంక్ : మహ్మద్ అనీఫ్, ఎ.మౌనిక, కె.శ్రవణ్.

మిషన్ భగీరథ : ఎం.ప్రదీప్‌కుమార్, ఎం.సతీష్. ఆర్‌అండ్‌బీ.. బి. రవిచంద్ర , సీహెచ్. రమేష్.

మైనారిటీ : జి.భిక్షపతి, టి.ఆశాలత,

నెహ్రూ యువకేంద్రం : ధరావత్ రాజేందర్.

కంటి ఆస్పత్రి : ఇ.ప్రేమలత, ఎస్.సారంగం,

డీటీవో.. ఎం. శాలిని, బి.హరిత, జి.శ్రీధర్‌బాబు.

పౌరసరఫరాల శాఖ : అసియా తరుణం, ప్రణత్‌కుమార్.

వ్యవసాయ శాఖ కళాశాల : ఎం.హారిక, ఎన్.హేమాశరత్‌చంద్ర, ఎల్.రాజ్‌కుమార్. సైంటిస్టు బి.మాధవి

బీసీ శాఖ : ఎం.చంద్రశేఖర్, ఎం.ఏసోబు, ఎల్.రాధ.

ఎస్సీ కార్పొరేషన్ : బి.రమేష్

మిషన్ భగీరథ .. ఇంటర్ విషన్.. అవాజ్ సలీం, కె. కుమారస్వామి,

వివిధ శాఖలకు చెందిన వారు: ఎ. దుర్గాబాయి, ఎం. రామారావు, జి. సనల్‌మనోహర్, ఎస్.సుధీర్‌కుమార్, జి.శ్రవన్‌కుమార్,సీహెచ్. రవీంద్రనాథ్, ఎం. సదానందం, పి.రవికిరణ్, మహ్మద్ గౌస్, మహ్మద్ అబ్దుల్ పాషా, లునావత్ వాల్యా, బత్తుల శ్రీధర్, దిడ్డి శ్రవన్, ఎం. శ్రీనివాస్‌వర్మ, సోమ శ్రీధర్, ఎస్‌కే ఆసిఫ్ ఎగ్బాల్, మండల పరశురాములు, లైలా, నాడెం శాంతికుమార్.



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL శుక్రవారం 26 జనవరి 2024

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి

చాక్‌పీస్‌పై రిపబ్లిక్ డే ఉత్సవాల చిత్రీకరణ

చెన్నారావుపేట, జనవరి 25: మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో పనిచేస్తున్న సంధ్య అనే ఉపాధ్యాయురాలు చాక్‌పీస్‌పై రిపబ్లిక్ డే ఉత్సవాలను గురువారం చిత్రీకరించారు. రిపబ్లిక్ వేడుకలకు స్వాగతం పలుకుతూ వీర జవాన్‌తో పాటు తివర్ణ పతాకాన్ని శాంతి ప్రతీరూపమైన పావురాన్ని తన మైక్రో ఆర్ట్‌తో చిత్రీకరించారు. అంతేగాకుండా రిపబ్లిక్‌డే ఉత్సవాల పై పలువురు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ పాఠశాల యాజమాన్యం, ఇతర ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.



సంధ్య(ఫైల్)



ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

నర్సంపేట, జనవరి 25 : ప్రతీ ఒక్కరు బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పలువురు అభిప్రాయపడ్డారు. నర్సంపేట పట్టణంలోని సిద్ధార్థడి గ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఓటరు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆత్మవిశ్వాసంతో మనదేశ సంప్రదా యాల కనుగుణంగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం తెచ్చి ఓటింగ్ శాతం పెరగడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రో గ్రాం అధికారి పెండెం రాజేశ్, విద్యార్థులతో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు.

●వర్ధన్నపేట : జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించారు. యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించింది. వర్ధన్నపేట మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అంగోతు అరుణ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ జోనా మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎన్.రంగయ్య, మునిసిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట మునిసిపల్ కార్యాలయం ఎదుట ఓటరు అవగాహన ర్యాలీ

● ఖానాపురం : 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా పేరు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆరుట్ల శేషాచారి అన్నారు. గురువారం కళాశాలలో జాతీయ ఓటరు అవగాహన దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఓటు హక్కుపై ర్యాలీ తీశారు.

కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సదానందం, అధ్యాపకులు సరిత, విజయ్‌కుమార్, రవికుమార్, తిరుపతమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

● చెన్నారావుపేట : ప్రజాస్వామ్యంలో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కల్లెపు ప్రణీత్ అన్నారు. గురువారం మండలలోని కోనాపురంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో మనం ఓటు హక్కును గుర్తు పెట్టుకోవాలన్నారు.

నర్సంపేటలో సినీ ఫక్కీలో చోరీ

ద్విచక్రవాహనం నుంచి రూ.1.30 లక్షల నగదు మాయం

నర్సంపేట టౌన్, జనవరి 25 : జిరాక్స్ సెంటర్‌లోకి వెళ్లిన వ్యక్తి ద్విచక్రవాహనంలో నుంచి రూ. ఒక లక్షా 30వేలను నగదును సినీఫక్కీలో గుర్తు తెలియని దొంగ చోరీ చేసిన సంఘటన నర్సంపేట పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై రవి తెలిపిన వివరాలివున్నాయి. చెన్నారావుపేట మండలం పదహారుచింతల్ గ్రామానికి చెందిన బానోతు శంకర్ తన ద్విచక్రవాహనంపై గురువారం మధ్యాహ్నం నర్సంపేట పట్టణంలోని ద్వారకపేటరోడ్‌లోని యూనియన్ బ్యాంక్‌లో నుంచి రూ. 1లక్షా 30వేల నగదును డ్రా చేశాడు. నగదు కవర్‌ను ద్విచక్ర వాహనం ట్యాంక్ కవర్‌లో పెట్టుకున్నాడు. అక్కడి నుంచి బస్టాండ్ సమీపంలోని ఓ జిరాక్స్ సెంటర్‌లోకి వెళ్లి కొన్ని పత్రాలను లామినేషన్ చేయించుకుంటున్న క్రమంలోనే గుర్తు తెలియని దొంగ ద్విచక్రవాహనంలోని నగదు కవర్ ఎత్తుకెళ్లాడు. జిరాక్స్ సెంటర్ నుంచి తన ద్విచక్రవాహనం వద్దకు రాగా అందులోని నగదు కవర్ కనిపించకపోవడం లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సీసీ ఫుటేజీ ద్వారా దొంగ కోసం గాలింపులు చేపట్టారు. ఇదిలా ఉండగా బ్యాంకు నుంచి బాధితుడిని వెంబడించిన వ్యక్తే ఈ చోరీకి పాల్పడి ఉంటాడని తెలుస్తోంది.

పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

మహబూబాబాద్ రూరల్, జనవరి 25 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో గురువారం ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. బాధితుడి భార్య లక్ష్మి, కుమారుడు మహేందర్ కథనం ప్రకారం. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దనాగారంకు చెందిన నూనె వెంకటయ్య-లక్ష్మి దంపతులు కూలీనాలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వెంకటయ్య తండ్రి నర్సయ్యకు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం విలేజ్‌లో సర్వే నెంబర్ 232/2లో 1.03 గుంటల భూమిని ఈ నామ్‌గా ప్రభుత్వం ఇచ్చింది. ఆ భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు 2009లో పట్టా చేయించుకున్నారని వివరించారు. కాగా, ఈ కేసు తీర్పు వారికే అనుకూలంగానే వచ్చిందని చెప్పారు. ఇందుకు సంబంధించిన తీర్పు కాగితాలు ఇవ్వడంలో తమకు సంబంధించిన న్యాయవాది జాప్యం చేస్తోండడంతో తీవ్ర మనస్తాపానికి గురైన వెంకటయ్య గురువారం మానుకోటలోని అంబేద్కర్ సెంటర్ సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డారు. గమనించిన స్థానికులు హుటాహుటిన జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

నల్లబెల్లిలో గ్యాస్ లీక్.. తప్పిన ప్రమాదం

వర్ధన్నపేట రూరల్, జనవరి 25 : మండలంలోని నల్లబెల్లి గ్రామంలో గ్యాస్ లీకై మంటలు చెలరేగిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నల్లబెల్లికి చెందిన మేకల కుమారస్వామి ఇంట్లో ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా చిన్నపాటి మంటలు చెలరేగాయి. దీంతో ఫైర్ స్టేషన్‌ను ఫోన్ చేయడంతో సకాలంలో ఫైర్ ఆఫీసర్ భద్రయ్య ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఎలాంటి భారీ ప్రమాదం కాకుండా చర్యలు తీసుకుని మంటలను ఆర్పివే సారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్‌బండలో సమస్య తలెత్తడం వలన ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయని, వెంటనే ఫోన్ సమాచారం ఇవ్వడంతో గ్యాస్ చుట్టూ ప్రక్కల ఎలాంటి మంటలు అంటుకునే సామాగ్రి లేకుండా చేసి భారీ ప్రమాదం జరగ కుండా నిలువరించామని తెలిపారు. బాధితుడి ఇంట్లో సామగ్రి రూ. 15 వేల నష్టం వరకు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ఎండీ అయూబ్, కరుణాకర్‌రావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ లీకవడంతో మంటలు వస్తున్న దృశ్యం

మోడల్ స్కూల్లో అంకురం ఇన్నోవేషన్ ప్రోగ్రాం

ఖానాపురం, జనవరి 25: మండలంలోని బుధరావుపేట ప్రభుత్వ మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అంకురం ప్రోగ్రాంలో భాగంగా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో ప్రొడక్ట్ రూపొందించి బిజినెస్ స్కిల్స్‌ను ప్రదర్శించారు. తొలుత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను హెచ్ఎం దూలం రాజేందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులను రేపటి వ్యాపారవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా మలిచేందుకు ఇంటర్ మొదటి సంవత్సరంలోనే అంకురం ప్రోగాం ద్వారా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుధరావుపేట మోడల్ స్కూల్ నుంచి విద్యార్థినీలు ఆరు టీములుగా, చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థినీలు మూడు టీములుగా ఏర్పడి ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రొడక్టులను చూసి కొనుగోలు చేసి అభినందించారు. కార్యక్రమంలో అంకురం ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు సదాకర్, రాజు, శేఖర్, వెంకటేశ్వర్లు, రవిశంకర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన కాంగ్రెస్ నేతలు

వర్ధన్నపేట, జనవరి 25: హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ అధ్యక్షుల సమావేశానికి వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం తరలివెళ్లారు. హైదరాబాద్ తరలిన వారిలో ఒకటవ వార్డు కౌన్సిలర్ సమ్మెట సుధీర్, ఎండి అఫ్సర్, వడ్లకొండ ఎల్లగౌడ్, ఎర్ర ప్రేమ్‌రాజ్, రాంబాబు, ఎర్ర శ్రీకాంత్, సోహెల్ ఉన్నారు.

● వర్ధన్నపేట రూరల్ : మండలంలోని ఇల్లంద, కట్ర్యాల గ్రామాల నుంచి గురువారం హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ మీటింగ్‌కు కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండా ఊపి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జ రవీందర్‌రెడ్డి, అక్బర్, సతీష్, పోశాల వెంకన్న, తాళ్లపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● రాయపర్తి : హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి బూత్ లెవల్ మీటింగ్‌కు గురువారం రాయపర్తి మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్ ఆధ్వర్యంలో బస్సును జెండా ఊపి ప్రారంభించారు.

● పర్వతగిరి : హైదరాబాద్‌లో గురువారం జరిగిన బూత్‌లెవల్ ఏజెంట్ల సమావేశానికి గాను పర్వతగిరి మండలంనుంచి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనీల్‌రావు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో అత్యధిక సీట్లు గెలిచేలా బూత్‌లెవల్ ఏజెంట్లు కృషిచేయాలని పిలుపునిచ్చారు. మహేంద్ర, సరోజన, సావిత్రి, రవీందర్, యాకూబ్, కనకయ్య, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

గవర్నర్‌తో తేనీటి విందుకు ఆహ్వానం

- పర్వతగిరి మంగ్యా తండా సర్పంచ్, ఎంపీడీవోకు పిలుపు

పర్వతగిరి, జనవరి 25: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌తో జరిగే తేనీటి విందుకు సర్పంచ్, ఎంపీడీవోకు గురువారం ఆహ్వానం అందింది. పర్వతగిరి మండలంలోని మంగ్యా తండాలో అమృత్ సరోవర్ పథకం ద్వారా నీటినిల్వ కోసం గ్రామస్థులు వర్షపు నీటిని ఒడిసిపట్టడానికి కుంటను తవ్వారు. దీంతో భూగర్భ జలాల నిల్వలు పెరిగి వ్యవసాయంతోపాటు పశువులు, ఇతర జంతువులకు నీటికొరత తీరింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగస్టు 28, 2022న ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో తండాలో నిర్మించిన అమృత్ సరోవర్ నీటికుంట గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. కుంట నిర్మాణంలో ప్రముఖపాత్ర వహించిన సర్పంచ్ నేతావత్ ఈర్యానాయక్, పర్వతగిరి ఎంపీడీవో సంతోష్ కుమార్‌కు గవర్నర్ ఇచ్చే తేనీటి విందుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గురువారం ఎంపీడీవో, సర్పంచ్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.



సర్పంచ్, ఎంపీడీవోను అభినందిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

బండి సంజయ్‌ను కలిసిన కొండేటి శ్రీధర్



బండి స ంజయ్‌ను శాలువాతో సన్మానిస్తున్న కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట, జనవరి 25: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ గురువారం కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌ని ఆయన నివాసం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువకప్పి సన్మానించారు. అనంతరం కొండేటి శ్రీధర్‌కు బండి సంజయ్ అభినందనలు తెలిపారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

చెన్నారావుపేట, జనవరి 25: గత రెండు రోజుల క్రితం ములుగు జిల్లాలోని లక్ష్మీదేవిపేటలో ఆస్తి కోసం చెల్లెలిపై దాడి చేసిన అన్న వదినలను కఠినంగా శిక్షించాలని వికలాంగుల జేఏసీ రాష్ట్ర నాయకులు పల్లకొండ కుమారస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగురాలిపై దాడిపై చేసిన వారిపై వికలాంగుల హక్కుల చట్టం -2016 ప్రకారం నాన్‌బెయిల్ కేసులు నమోదు చేయాలన్నారు. నల్లెల రాజయ్య, సయ్యద్, అకులపల్లి ఉప్పలయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి

ఖానాపురం, జనవరి 24: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్సై బొంగు మాధవ్‌గౌడ్ అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు మండల కేంద్రంలోని ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో రూ. 30వేల విలువైన విరాళాల చెక్‌ను ఎస్సైకి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేరాల నియంత్రణ శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. ట్రాక్టర్ యూనియన్ బాధ్యులు శాఖమూరి హరిబాబు, వల్లెపు శ్రీను, దేవినేని వేణుగోపాల్‌రావు, గంగపురం రమేష్, పూల్‌సింగ్ పాల్గొన్నారు.

కోదండరాంకు ఎమ్మెల్సీ రావడంపై సంబరాలు

నల్లబెల్లి, జనవరి 25: తెలంగాణ మలిదశ ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాంను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఎమ్మెల్సీగా ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని నల్లబెల్లి తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మామిండ్ల ఐలయ్య అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు బాణాసంచాను పేల్చి, ప్రజలకు స్వీట్లు అందిం చారు. ఉద్యమకారులు ఆకుల సాంబరావు, భట్టు సాంబయ్య, పరిపాటి కుమార స్వామి, హరీష్, ఎద్దు మొగిళి, గాదెం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

● రాయపర్తి : ప్రొఫెసర్ కోదండరాం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా గురువారం పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా దర్గయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కీలక పదవి వరించి ప్రజలకు మంచి చేసే రోజులు రావాలని ఆకాంక్షించారు.

విద్యార్థినికి బహుమానం

చెన్నారావుపేట, జనవరి 25: : కేంద్ర, విద్యాశాఖ, రక్షణ శాఖల మంత్రుల చేతుల మీదుగా మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిరూ 10 వేల బహుమతిని అందుకున్నట్లు హెచ్ఎం జయ గురువారం తెలిపారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కీర్తి ప్రసన్న ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన వీరా గాథా 3.0 కార్యక్రమంలో జాతీయ స్థాయిలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు రాజానాథ్ సింగ్, ధర్మేంద్ర ప్రసాద్ చేతులు మీదుగా రూ .10వేలతో పాటు సన్మానం పొందింది. అదేవిధంగా 26న ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ వేడుకలకు హాజరు కావాలని విద్యార్థికి ఆహ్వానం వచ్చిందని తెలిపారు. కాగా విద్యార్థినిని డీఈవో వాసంతి, జిల్లా నోడల్ అధికారి కట్ల శ్రీనివాస్, జిల్లా సెక్టోరియల్ అధికారి మాలోతు సారయ్య, కొల్లూరి ఫ్లోరెన్స్, సుధీర్‌బాబు, జిల్లా రిసోర్స్ పర్సన్ బాలాజీరావు అభినందించారు.



బహుమతితో కీర్తి ప్రసన్న

27 నుంచి తిమ్మంపేటలో దర్గా ఉత్సవాలు

దుగ్గొండి, జనవరి 25:దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గుండం చెరువు కట్టపై ఉన్న హజరత్ సయ్యద్ యాకుబ్‌షావ లీబా బాదర్గా ఉత్సవాలకు ముస్తాబైంది. దర్గా ఉత్సవాలు 27 నుంచి 29 వరకు జరుగనున్నాయి. 27 సాయంత్రం గంధం రావడం, 28న దీపారాధన, కవ్వాలి పాటలు, 29న సహపంక్తి భోజనాలు చేస్తారు. మూడు రోజుల పాటు నిర్వహించే దర్గా ఉత్సవాలకు డివిజ న్‌లోని నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం, చెన్నారావుపేట తదితర మండలాల భక్తులతో పాటు ఇతర మండలాలకు చెందిన భక్తులు కులమతాలకు అతీతంగా ఎక్కువ సంఖ్యలో హాజరవుతారు. దర్గా ప్రాముఖ్యత ఇలా ఉంది.. గుండం చెరువు కట్టపై ఉన్న తూము మీద హజరత్ సయ్యద్ యాకుబ్‌షావలీ బాబా కాలు మోపి అనంతరం పర్వతగిరిలోని అన్నారం వెళ్లినట్లు ప్రతీది. అప్పటినుంచి కట్టపై ఉన్న తూముకు దేవుడి తూముగా పిలుస్తున్నారు.



తిమ్మంపేట గుండం చెరువుపై కట్టపై ఉన్న దర్గా ఇదే

ఉత్తములు వీరే..

జిల్లా వ్యాప్తంగా 224మంది

వరంగల్ కలెక్టరేట్, జనవరి 25: వరంగల్ జిల్లా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ఉత్తమ అవార్డుగ్రహీతలుగా జిల్లా యంత్రాంగం ఎంపిక చేసింది. జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న 224మంది ఉద్యోగులను ఎంపికచేశారు. వీరికి శుక్రవారం గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేయనున్నారు.

జిల్లా అధికారులు..

జడ్పీ సీఈవో రామిరెడ్డి, నర్సంపేట ఆర్‌డీవో కె.కృష్ణవేణి, పరిశ్రమ కేంద్రం జీఎం నర్సింహమూర్తి, డీపీఆర్‌వో ఆయుబ్ అలీ, ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్, జిల్లా సమాచార అధికారి జి.అప్పిరెడ్డి.

కలెక్టరేట్ కార్యాలయం..

ఎఫ్-సెక్షన్ సూపరింటెండెంట్ బి.విశ్వనారాయణ, డీటీ ఎన్.రంజిత్, డీటీ క్యాంప్ సూపరింటెండెంట్ ఐ.పవన్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఎమ్డీ హనీఫ్ ముస్తాఫా, కలెక్టర్ సీసీ శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్రసాద్, గన్‌మెన్ భాస్కర్, సబార్డినేట్ సురేందర్, పీహెచ్ వర్కర్స్ అనసూయ, పద్మ.

వరంగల్ డివిజన్..

తహసీల్దార్ ఎమ్డీ ఇక్బాల్, వి.విజయ్‌సాగర్, నాయబ్ తహసీల్దార్ డి. సూర్య, గిర్దావర్లు జి.శారద, ఎం.కీర్తన, కె.చంద్రమోహన్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు కె.సునీత, ఎస్‌కే నజ్మా, వి.నాగేందర్, జి.నాగేందర్, కె. ప్రణీత్, టైపిస్టు కె.అనిత, సబార్డినేట్ శ్రీనివాస్, చైన్‌మెన్ చాంద్‌పాషా.

నర్సంపేట డివిజన్..

తహసీల్దార్ విశ్వప్రసాద్, సర్వేయర్ విద్యశ్రీ, ఎంపీఎస్‌వో సుగుణ, ఆర్ఐ హెచ్. నరేందర్, అసిస్టెంట్లు జూనియర్లు రాజ్‌కుమార్, కొమురయ్య, అడిషనల్ కలెక్టర్ సీసీలు టి.కుమార్, ఎం.రవికృష్ణ, సబార్డినేట్ యాదగిరి, డ్రైవర్ ప్రశాంత్

పోలీసు కమిషనర్ ఆఫీస్..

మామునురు సీఐ క్రాంతికుమార్, పోలీసు కానిస్టేబుళ్లు పీసీ 1213 రవికుమార్, ఎ.అరుణ, కె.విజయ్‌కుమార్, జి.రాకేష్, జి.పూర్ణచందర్, జి. యాకమ్మ, పి.వేణు, ఆర్.కిరణ్, రవీందర్‌రాజ్, ఖాజా నిజామొద్దీన్, ఈశ్వర్, సాంబయ్య, హరిక్రిష్ణ, ఎస్సై ప్రవీణ్‌కుమార్.

మామునూరు ..

ఆర్ఐ రాజ్‌కుమార్, జేఏ జి.హిమబిందు, హెచ్‌సీ పి. రమేష్, పీసీ దినేష్, ఫార్మాసిస్టు రమేష్‌కుమార్, హెచ్‌జీ శోభన్, పోలీసు ట్రెయినింగ్ కాలేజీ ఆర్ఎస్ఐ యుగంధర్, హెచ్‌సీ యాకు, పీసీ రాజేష్‌చారి.

ఇంటెలిజెన్స్ : జడ్ఎస్ఐ బి.వెంకటేశ్వర్లు, హెచ్‌సీ ఎమ్డీ హినాయత్, హెచ్‌సీ కె. వెంకటేశ్వర్లు.

ఎక్సైజ్ శాఖ: సూరింటెండెంట్ జి.సరిత, కానిస్టేబుళ్లు జగదీశ్వర్, స్వర్ణలత

గ్రేటర్ మునిసిపాలిటీ..

డిప్యూటీ కమిషనర్ ఎన్.క్రిష్ణారెడ్డి, సీపీ సీహెచ్. ప్రకాష్‌రెడ్డి, ఈఈ శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేష్, టీపీబీవో అవినాష్, ఏఈ సరిత, కృష్ణమూర్తి, సీహెచ్‌వో రమేష్

వైద్యశాఖ : దుగ్గొండి ఎంవో కిరణ్‌రాజ్, మెప్మా సునీత.

డీఆర్‌డీఏ ..

ఏడీ డీఆర్‌డీవో సాయిచరణ్, ఏపీడీ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈజీఎస్‌ఏపీవో కుమార్‌గౌడ్, పీఎం రమేష్, ఈజీఎస్ జేఈ గణేష్, టీఏ ప్రసాద్‌కుమార్, బీఎఫ్‌టీ గణేష్, సీవో అభిలాష్, విజయ్‌కుమారి, సురేందర్, వెంకట్రాజం.

సెర్ఫ్ డిపార్ట్‌మెంట్..

వి.ప్రేమ్‌రాజ్, పి.సుజాత, కె.మహేందర్, ఆర్.పావని, ఆర్.కిరణ్‌కుమార్

నర్సంపేట, వర్ధన్నపేట మెడికల్..

నర్సంపేట సర్జన్ మనోజ్‌లాల్, స్టాఫ్‌నర్సు తిరుమల, టీఏ గౌస్ అలీ, వర్ధన్నపేట సర్జన్ నర్సింహస్వామి, నర్సింగ్ ఎస్ పద్మశ్రీ ఎఫ్ఎన్‌వో నాగరాణి.

ఎంజీఎం..

గుండె వైద్యులు మమతారెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ పి.రమాదేవి, జేఏ శారద, ఎంఎన్‌వో సాదిక్ పాషా.

సహకార శాఖ : డి.విమల, ఎం.సమత, ఎం.అనిల్ కుమార్, ఎం. మానస, పి.వినోద్.

మార్కెటింగ్ శాఖ : ఎమ్డీ. బియాబాని, జి.గంగాధర్, వి.స్వప్న.

ట్రెజరి శాఖ : సీహెచ్. క్రిష్ణప్రకాష్, ఎమ్డీ.పయ్యాజ్.

ఎస్సీ డెవలప్‌మెంట్ : ఎమ్డీ.ముజాహిద్ అలీ, కె.రవి కుమార్, కె. సుకన్య

వ్యవసాయ శాఖ : వి.విజయచంద్ర, డి.మల్లయ్య, సీహెచ్.కృష్ణారెడ్డి, వి.భాస్కర్, బి.చందులాల్, లక్ష్మీకాంతారావు

పశుసంవర్ధక శాఖ : బి. నర్సింహరెడ్డి, వి.సోమశేఖర్, డి. సత్యనారాయణ, రామానుజం, భీమన్న.

చైల్డ్ వెల్ఫేర్ : పి.లక్ష్మీనారాయణ, బి.రేవతి.

ఆయుర్వేద ఆస్పత్రి : బి.వీరన్న, కె.రాధ

విద్యాశాఖ : బి.చక్రవర్తి, ఎస్.రంగయ్య, ఇ.రమణ

ఇంటర్మీడియేట్ : కె.శోభాదేవి, సీహెచ్.వెంకటయ్య, ఎమ్డీ రఫీ.

ట్రైబల్ వెల్ఫేర్ : బి.రాజయ్య, సీహెచ్.సుగుణ, బి. చంద్రయ్య

ఇరిగేషన్: నాసంరాజు, బి.వేణుగోపాల్, బి.స్నేహలత

జిల్లా పరిషత్..

జి.కిషన్, ఎన్. వీరేషం, సంతోష్, వెంకటేశ్వర్‌రెడ్డి, రవికుమార్, శ్రీపాల్, దుర్గాప్రసాద్, జయశ్రీ, పద్మ, కమాలొద్దీన్, రవికిరణ్‌ప్రసాద్, సరిత, ప్రభాకర్, రాజ్‌కుమాకుమార్.

డీపీవో.. పాక శ్రీనివాసులు, ఎస్. స్రవంతి, ఎ. మహేష్, కె. సంతోష్, పి. రజినీకాంత్, సయ్యద్ ఇంతియాజ్ అహ్మద్, రాజ్‌కుమార్.

ప్లానింగ్ : సి.ప్రభాకర్, కె.మాధవి.

కేవీకే మామునూరు .. అరుణ్‌జ్యోతి, శశాంక్.

ఎన్పీడీసీఎల్ : బి.రాజయ్య, ఇ.దయాకర్, యు.రాజు, నర్సింహరావు.

లీడ్ బ్యాంక్ : మహ్మద్ అనీఫ్, ఎ.మౌనిక, కె.శ్రవణ్.

మిషన్ భగీరథ : ఎం.ప్రదీప్‌కుమార్, ఎం.సతీష్. ఆర్‌అండ్‌బీ.. బి. రవిచంద్ర , సీహెచ్. రమేష్.

మైనారిటీ : జి.భిక్షపతి, టి.ఆశాలత,

నెహ్రూ యువకేంద్రం : ధరావత్ రాజేందర్.

కంటి ఆస్పత్రి : ఇ.ప్రేమలత, ఎస్.సారంగం,

డీటీవో.. ఎం. శాలిని, బి.హరిత, జి.శ్రీధర్‌బాబు.

పౌరసరఫరాల శాఖ : అసియా తరుణం, ప్రణత్‌కుమార్.

వ్యవసాయ శాఖ కళాశాల : ఎం.హారిక, ఎన్.హేమాశరత్‌చంద్ర, ఎల్.రాజ్‌కుమార్. సైంటిస్టు బి.మాధవి

బీసీ శాఖ : ఎం.చంద్రశేఖర్, ఎం.ఏసోబు, ఎల్.రాధ.

ఎస్సీ కార్పొరేషన్ : బి.రమేష్

మిషన్ భగీరథ .. ఇంటర్ విషన్.. అవాజ్ సలీం, కె. కుమారస్వామి,

వివిధ శాఖలకు చెందిన వారు: ఎ. దుర్గాబాయి, ఎం. రామారావు, జి. సనల్‌మనోహర్, ఎస్.సుధీర్‌కుమార్, జి.శ్రవన్‌కుమార్,సీహెచ్. రవీంద్రనాథ్, ఎం. సదానందం, పి.రవికిరణ్, మహ్మద్ గౌస్, మహ్మద్ అబ్దుల్ పాషా, లునావత్ వాల్య, బత్తుల శ్రీధర్, దిడ్డి శ్రవన్, ఎం. శ్రీనివాస్‌వర్మ, సోమ శ్రీధర్, ఎస్‌కే ఆసిఫ్ ఎగ్బాల్, మండల పరశురాములు, లైలా, నాదెం శాంతికుమార్.